తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
27 ఫిబ్రవరి 2026
పేజీలు : 8




# పిల్లల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి

**○ శక్తి కార్యక్రమం పై సంబంధిత ఉపాధ్యాయులు, అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :
పిల్లల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శక్తి కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లోని ఉపాధ్యాయులు,విద్యార్థులకు మధ్య మంచి కనెక్షన్ ఏర్పడాలని చేపట్టిన శక్తి కార్యక్రమం మంచి ఫలితాలు అందించిందని అన్నారు. శక్తి కార్యక్రమం అమలు వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, వారి విద్యా ప్రమాణాలు కూడా మెరుగ్గా అయ్యాయని కలెక్టర్ తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ మరిన్ని మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.పాఠాలు బోధించడమే కాకుండా పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రేమ చూపెడితే మంచి కనెక్టివిటీ ఏర్పడుతుందని, దీని కారణంగా విద్యార్థులు మంచి స్థాయికి ఎదిగేందుకు మనం మార్గదర్శకం చూపే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో చేపట్టిన శక్తి కార్యక్రమం జిల్లాలో విజయవంతమైందన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్ ,జిసిడిఓ కవిత,మండల విద్యా ధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి
## అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి
### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :**
జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్) నో అర్హులైన వారు పంచాయతీ కార్యదర్శి, ఎంపిడిఓ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం లేదా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బి.పి.ఎల్ కుటుంబాలలో కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి 18 నుంచి 60 సంవత్సరాల వయసు గలవారు మరణిస్తే వారు కుటుంబానికి ఈ పథకం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.ఈ పథకానికి సంబంధించి మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇతర ఆర్థిక సహాయాలు అందకుండా ఉండాలని , అప్పుడే ఈ పథకం అమలు అవుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సర మొదటి పరీక్ష ప్రశాంతం
### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి డి .కల్పన



**పెద్దపల్లి,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :**
జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు, హిందీ,ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4815) మంది హాజరు కావాల్సి ఉండగా, (4731)మంది హాజరు కాగా,(74) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 98 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# జిల్లాలో 195 అబాండెడ్ వాహనాలు 6 నెలల్లో క్లెయిమ్ చేయకపోతే బహిరంగవేలం

**○డిస్ట్రిక్ట్ పోలీస్ యాక్ట్?1861 సెక్షన్ 26 ప్రకారం వేలానికి చర్యలు**
**○యాజమాన్య హక్కు కలిగిన వారికి చివరి అవకాశం ? గడువు 6 నెలలు**
**○వాహనాల జాబితా జిల్లా పోలీస్ అధికారిక సోషల్ మీడియాలో అందుబాటులో**
**○ జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర వెల్లడి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో యజమానులు వదిలివెళ్లిన అబాండెడ్ మొత్తం 195 వాహనాలు ప్రస్తుతం జిల్లా పోలీసు కార్యాలయంలో భద్రపరిచి ఉంచినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాలు చాలా కాలంగా యజమానులు లేకుండా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉండటంతో ప్రభుత్వ ఆస్తిగా మారే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అందువల్ల డిస్ట్రిక్ట్ పోలీస్ యాక్ట్?1861 లోని సెక్షన్ 26 ప్రకారం ఈ వాహనాలను చట్టబద్ధమైన విధానంలో బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.వాహనాలపై చట్టబద్ధమైన యాజమాన్య హక్కు కలిగిన వ్యక్తులకు ఇది చివరి అవకాశమని తెలియజేస్తూ, ఈ నోటిఫికేషన్ తేది 2026 ఫిబ్రవరి 26 నుండి 6 నెలల లోపు సంబంధిత ఆధారాలతో జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ఎం టి ఓ ఆఫీసు లో సరైన వాహన పత్రాలను చూపించి తమ వాహనాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. నిర్దేశిత గడువు అనంతరం ఎలాంటి క్లెయిమ్‌లు స్వీకరించబడవని, చట్ట ప్రకారం వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరుగుతుందని స్పష్టం చేశారు.వివిధ పోలీస్ స్టేషన్లలో వదిలివేయబడిన 195 అబాండెడ్ వాహనాల పూర్తి జాబితా జిల్లా పోలీస్ కార్యాలయంలో మరియు కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. యాజమాన్య హక్కు కలిగిన వారు జాబితాను పరిశీలించి, అవసరమైన పత్రాలతో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.వాహనాలకు సంబంధించిన వివరాల కోసం రిజర్వు ఇన్స్పెక్టర్ ఏ. నవీన్ సెల్ నంబర్లు 8712686111 లేదా 8712525970 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లా పోలీసు అధికారిక సోషల్ మీడియా జాబితాలో మీ వాహనం ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించి, యాజమాన్య హక్కు కలిగిన వారు వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి, అవసరమైన ఆధారాలతో దరఖాస్తు చేసుకొని తమ వాహనాలను స్వాధీనం చేసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ కోరుతోంది.



## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**నిజామాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**
బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్ష కొనసాగగా, విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సదుపాయం, ఏ.ఎన్.ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఉన్నారు.




## సీఎంవో అధికారినంటూ మోసం
### వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

**వేములవాడ (జనంసాక్షి):**
బెట్టింగులు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బుల కోసం మోసాలు చేస్తూ పట్టుబడి నిందుతునిపై పలు జిల్లాలో 10కి పైగా కేసులు నమోదయ్యాయి.ఈసందర్భంగా ఏఎస్పీ ఏఎస్పీ రుత్విక్ సాయి మాట్లాడు తూరంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం కుంట్లూర్ ప్రాంతానికి చెందిన రాయబండి సూర్య ప్రకాష్ అనే వ్యక్తి రామోజీ ఫిలిమ్ సిటీ సమీపంలోని ప్రైవేట్ సంస్థల్లో ఆఫీస్ బాయ్‌గా పనిచేసేవాడు. సూర్య ప్రకాష్ మలక్‌పేట్ ప్రాంతంలో గుర్రపు పందేలపై బెట్టింగ్ ఆడే అలవాటు ఉండటంతో అఫిస్ బాయ్‌గా చేస్తే వస్తే డబ్బులు సరిపడక ఎలాగైనా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడలనుకున్నాడు.ఈ క్రమంలో హయత్‌నగర్ పరిధిలో మూడు మోటార్ సైకిళ్లను దొంగిలించగా, పోలీసులు అతడిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. సూర్యప్రకాష్ జైలు నుండి వచ్చిన అనంతరం సీఎంవో కార్యాలయంలో పనిచేస్తున్నానంటూ ప్రభుత్వ అధికారులకు ఫోన్ కాల్స్ చేసి డబ్బులు చెల్లించాలంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ విధంగా కొంతమంది ప్రభుత్వ అధికారుల నుండి డబ్బు సేకరించి,ఆ మొత్తాన్ని గుర్రపు పందేల బెట్టింగ్‌లో ఖర్చు చేశాడు.పై సమస్యలపై మిగతా 2లో

## బక్కూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన యువకుడు



**ఉమ్మడి మేడిపల్లి,ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన రాజాం కు శస్త్ర చికిత్స సమయంలో రక్తం అవసరమని వైద్యులు సూచించగా, కుటుంబ సభ్యులు బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సంప్రదించారు. బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సూచన మేరకు ముందుకొచ్చిన భీమారం మండలం కమ్మరి పేటగ్రామానికి చెందిన అడువాలా రమేష్,రక్తదానం చేసి మానవతా సేవకు నిదర్శనంగా నిలిచాడు.సమయానికి రక్తం అందడంతో రాజం ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన అడువాల రమేష్ ను బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్, గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

## ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

### హెల్త్ క్యాంప్‌లో నిపుణుల సూచనలు



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 26 (జనం సాక్షి)**సిరిసిల్లలోని స్థానిక రాజీవ్ నగర్ చేనేత సహకార సంఘంలోని కార్మికులకు వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్ మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం సౌజన్యంతో ఏర్పాటు చేశారు.ఈ హెల్త్ క్యాంప్‌లో డాక్టర్ విద్యాప్రకాశ్ పాల్గొని సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, షుగర్, బరువు, హీమోగ్లోబిన్, ఇ.సి.జీ. వంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించి.వైద్యులు కార్మికులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిపుణులు పలు సూచనలు చేశారు.ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని,పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శరీరానికి కావలసిన పోషకాలు అందించాలన్నారు.రోజుకు కనీసం 7?8 గంటలు నిద్రపోవాలని తెలిపారు.సైకాలజిస్ట్ కె పున్నంచందర్ మాటాడుతూజీవన విధానంలో సానుకూల మార్పులు చేసుకోవాలని అన్నారు.వ్యాయామం మరియు నడకను అలవాటు చేసుకోవాలనని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్, సైకాలజిస్ట్ కె. పున్నం చందర్, అడ్వకేట్ దాసరి తిరుమల, ఆసుపత్రి సిబ్బంది లక్ష్మీరాజం, శ్రీకాంత్ , నర్సులు, సహకార సంఘం అధ్యక్షులు మూషం రాజయ్య చేనేతకార్మికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం క్యాలెండర్‌ను అవిస్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (జనం సాక్షి)**సమాచార హక్కు చట్టం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణిని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం, ప్రతినిధులు కలిసి చైర్ పర్సన్ కు పుష్ప మొక్క ను అందజేసి అభినందనలు తెలియజేశారు.సమాచార హక్కు చట్టం 2006 నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగినది.ఈ సందర్భంగా చైర్ పర్సన్ సహచట ప్రతినిధులు అందరిని వారు సమాచార హక్కు చట్టం – 2005 కామారెడ్డి జిల్లాలో పగడ్బందీగా అమలు కొరకు వీరు చేస్తున్న అవగాహన సదస్సులు, ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాలను గుర్తించి సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సహా చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం,జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లినీ భయ్యా, రాష్ట్ర సలహాదారులు కేతు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్, ప్రతినిధులు కామారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ మహిళా విభాగం యు భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు కాసర్ల లింగ, పట్టణ కార్యదర్శి పంతులు బొట్టు రవి,జిల్లా సలహాదారులు శ్రీకాంత్, అబుల్ రెడ్డి,బట్టు శ్రీనివాస్,ఎం సుధాకర్,ఎండి అన్వర్ గౌరీ,ఎం డి. జావిద్, మహ్మద్ కరీం మీడియా, రామచంద్ర పటేల్, తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్,కస్తూర్బా బాలికల విద్యాలయంలో సైన్స్ టాలెంట్ టెస్ట్



**చిగురుమామిడి ఫిబ్రవరి26(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో గురువారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని చిగురుమామిడి మండల చిన్నముల్కనూర్ లోని మోడల్ స్కూల్ నందు, మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి ప్రతి విద్యాలయం నుండి మంచి ప్రతిభ కనబరిచిన మొదటి 5 మంది విద్యార్థినులకు శంకర్ నారాయణ డిక్షనరీలను బహుమతులుగా ప్రిన్సిపాల్ హర్జిష్ కౌర్,ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ టాలెంట్ టెస్ట్ ల వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం మెరుగవుతుందని, విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని,సమాజం గర్వించే స్థాయికి ఎదగాలని, మధురమ్మ ట్రస్ట్ వారు విద్యార్థులలో పోటీ తత్వం పెంచేందుకు టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించడం అభినందనీయమని తెలిపారు. ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మధురమ్మ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం,టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు ఇవ్వడము,స్కూల్ టాపర్స్ ను మండల స్థాయిలో ప్రోత్సాహలు అందించడం ట్రస్టు చేస్తున్నటువంటి సేవలు అమూల్యమని తెలిపారు. అనంతరము ప్రతిభ కనబరిచినటువంటి మోడల్ స్కూల్ విద్యార్థులు వి.అనుశ్రీ, ఏ.అశ్వంత్ రెడ్డి, బి.సాత్విక్ రెడ్డి, ఎస్.నవీన్ రెడ్డి ఈ. స్నేహిత కస్తూర్బా బాలికల విద్యాలయం నుండి ఎం. అక్షయ, ఎన్. గీతాంజలి, ఎం. రిషిత, ఆర్. సాత్విక, కే. శివాని లను ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలక పక్షం.. ప్రతిపక్షం అనే తేడా లేకుండా

### అన్ని డివిజన్లలో సమాన అభివృద్ధి చేస్తాం

### రామగుండం సభ్యులు రాజ్ ఠాకూర్



**గోదావరిఖని జనంసాక్షి :**పాలక పక్షం , ప్రతిపక్షం అనే తేడా లేకుండా అన్ని డివిజన్లలో అందరి సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. మేయర్ గా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం లోని ఛాంబర్ లో గురువారం మహంకాళి స్వామి పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన సతీ సమేతంగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా , యువజన నాయకుడిగా , కాంగ్రెస్ నాయకుడిగా , కార్పొరేటర్ గా సుదీర్ఘ కాలంగా సేవలందించిన దళిత నాయకుడు మేయర్ గా , కార్మిక నాయకుడు , బి సి నాయకుడు గా ఉన్న సీనియర్ నేత డిప్యూటీ మేయర్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆశీర్వాదంతో ఎంపికయ్యారని అన్నారు. బొందల గడ్డగా మారిన రామగుండం నగరాన్ని పునర్నిర్మించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్న తమ పై ఎంత దుష్ప్రచారం చేసినా సత్యదూరమైన మాటలను ప్రజలు నమ్మకుండా ఇటీవలి ఎన్నికల్లో అద్భుత ఫలితాలు ఇచ్చారని అన్నారు. త్రాగు నీరు , సాగు నీరు , మౌళిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తుండడంతో పాటు , 1 చీ 800 మెగా వాట్ల థర్మల్ ప్రాజెక్ట్ తదితర పరిశ్రమలతో పారిశ్రామిక ప్రగతి రామగుండం నగరంలో చురుగ్గా సాగుతున్నదని అన్నారు. సామాన్యులకు అందు బాటులో ఉండి నూతన పాలక వర్గనీ పని చేయాలని సూచించారు.

### స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం..

### పదవి బాధ్యతలు చేపట్టిన మేయర్ స్వామి..

స్వచ్ఛ రామగుండనీగా తీర్చి దిద్దడమే ప్రదాన లక్ష్యమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఎన్నికైన తరువాత తొలిసారిగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లోని పీఠం పై ఆశీనులై గురువారం పదవీ భాధ్యతలు స్వీకరించారు . ఇంటింటికీ ఉచితంగా పంపిణీ చేయడానికి అంచనా వ్యయనీ రూ 10.00 లక్షలతో చెత్త డబ్బాలు కొనుగోలు చేయడానికై ప్రవేశపెట్టిన ఫైలు పై తొలి సంతకం చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో సానిటేషన్ నిర్వహణలో లోపాలను గుర్తించి ప్రక్షాళన చేయడం చేయడం జరుగుతుందని అన్నారు. రామగుండం నగరంలో కొంతమంది తమ స్వస్థలం లో జనాభా వివరాలు నమోదు చేసుకుంటుండడంతో ఇక్కడ డేటా లో వారి వివరాలు ఉండడంలేదని అన్నారు. తద్వారా నిధుల మంజూరులో నివసిస్తున్న జన సంఖ్య ప్రాతిపదికన రామగుండం నగరానికి నిధులు దక్కడం లేదని అన్నారు. ఇక్కడ ఉంటున్న ప్రతి ఒక్కరు జన గణనలో ఇక్కడే నమోదు చేసుకోవాలని అన్నారు. అలాగే 1931 తర్వాత తొలిసారిగా జనాభా లెక్కల్లో భాగంగా కుల గణన కూడా జరుగుతున్న నేపథ్యంలో లెక్కలు సరిగా నమోదు అయ్యేలా పర్యవేక్షిస్తామని అన్నారు. అలాగే రామగుండం నగరానికి సానుకూలంగా ఉండేలా కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని అన్నారు. సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించి రాబోయే 20 ఏండ్ల వరకు ఉపయోగపడేలా రూపొందిస్తామని అన్నారు. అంతేకాకుండా ఇప్పటి వరకు కొనసాగుతున్న 15 వ ఆర్థిక సంఘం గడువు ముగిసి ఏప్రిల్ 1 , 2026 నుండి 16 వ ఆర్థిక సంఘం అమల్లోకి వస్తున్న నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ కు ఈ ఐదేళ్లు నిధులు అధికంగా వచ్చేందుకు ఏమి చేయాలో అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా నివేదికలు పంపించడం జరుగుతుందని అన్నారు. సమగ్ర నగరాభివృద్ధి కొరకు ఒక డిపిఆర్ రూపొందినీచి ఎన్ఎల్ఏ , మంత్రి వర్యులు , ముఖ్యమంత్రి సహకారంతో నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయిస్తామని అన్నారు. తనను ఆశీర్వదించిన వారందరికీ మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు కుటుంబ సభ్యులతో కలసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం మేయర్ తన ఛాంబర్ లో పీఠం పై ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు స్వయంగా విచ్చేసి మేయర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఎం ఎల్ ఎ . ఎంఎస్ రాజ్ ఠాకూర్, ఎంఎల్ఏ సతీమణి మనాలీ రాజ్ ఠాకూర్ , కాంగ్రెస్ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు , జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , వివిధ ప్రభుత్వ సంస్థలు , విభాగాల అధికారులు , సిబ్బంది , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , పలువురు కార్పొరేటర్లు , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు , పుర ప్రముఖులు , వివిధ సంఘాల ప్రతినిధులు , ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు , స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు , వివిధ పార్టీల నాయకులతో పాటు డివిజన్ ప్రజలు తండోప తండలుగా నగర పాలక సంస్థ కార్యాలయానికి తరలివచ్చి మేయర్ కు అభినీదనలు తెలిపారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**శ్రీ ఆర్యభట జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఎస్పీ**

**ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (జనం సాక్షి)** జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కామారెడ్డి పట్టణంలోని శ్రీ ఆర్యభట జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర సందర్శించి, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి, బందోబస్తు విషయంలో ఏమాత్రం అజాగ్రత్త వహించరాదని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలను సంబంధిత అధికారులు నిరంతరం సందర్శిస్తూ, నిశితంగా పర్యవేక్షిస్తారని ఆయన పేర్కొన్నారు. పరీక్షలు ముగిసే వరకు మార్చి 18 వరకు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అక్కడ ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం నిషిద్ధమని స్పష్టం చేశారు. అలాగే కేంద్రాల వద్ద నిషేధిత వస్తువులతో తిరగడం పూర్తిగా నిషేధించబడినట్లు హెచ్చరించారు. ముఖ్యంగా పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని ఆయన ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అందరూ సహకరించాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత.. ఎవరికీ మతి భ్రమించిందో ప్రజలే గమనిస్తున్నారు

**మంథని బోయినిపేట్ 6వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి**



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత ఎవరికీ మతి భ్రమించిందో బోయినిపేట ప్రజలే గమనిస్తున్నారని బోయిన్ పేట్ 6 వార్డ్ కౌన్సిలర్పోతరవేని శ్రీలతక్రాంతి అన్నారు. గురువారం బోయినిపేట లో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో ప్రజలతో ఎన్నోకోబడ్డ ఒక బీసీ మహిళా కౌన్సిలర్ ని మతి భ్రమించిందని మాట్లాడుతున్న అవివేకుల విజ్ఞతకే వదిలేస్తున్నిమని అన్నారు. బడుగు బలహీన వర్గానికి చెందిన ఒక మహిళా ప్రజాప్రతినిధిని గౌరవించలేని సంస్కారహీనులను మంత్రి శ్రీధర్ బాబు వారిని ఎలా ఉపేక్షిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇందిరమ్మ ఇల్లుల లబ్ధిదారుల్లో ఆర్థిక పరిస్థితులు సరిగా లేని నిరుపేదలకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన తర్వాత మేము గెలిచాక మా దగ్గరికి వచ్చిన ఆ పేదలకు నాయ్యం చేయాలనీ ఒక మంచి ఉద్దేశంతో ఏఈ ని సంప్రదించిగా వారి సమక్షంలోనే ఇల్లులు కట్టే మేస్త్రిని పిలిపించి లబ్ధిదారుల ముందే సంబంధిత అధికారితో మాట్లాడించడం జరిగిందని, దీనిని జీర్ణించుకొని కొందరు కాంగ్రెస్ నాయకులు పేద ప్రజల పొట్టకొడుతూ వాట్సాప్ గ్రూపుల్లో ఇస్తానుసారంగా పోస్టు పెడుతూ ఆ మేస్త్రికి, సంబంధిత అధికారులను బెదిరింపులకు గురిచేస్తే ఆ మేస్త్రి భయపడి తెల్లారే పని మొదలు పెడుతమని చెప్పి ఇప్పటి వరకు రాకపోవడంతో ఇల్లులు కూల్చి వేసుకొని పిల్ల పాపలతో రోడ్డు మీద జీవనం సాగిస్తున్న వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండని అన్నారు. ఇందిరమ్మా ఇండ్ల కమిటీ సభ్యులమని చెప్పుకునే వారికి ఒకటే చెప్తున్నామని, బోయినిపేట్ నిరుపేదల జోలికి వచ్చిన, వారిని బెదిరించిన ఊరుకునేది లేదన్నారు. వీలైతే వారికి తోడుగా నిలబడండి అని లేదంటే బోయిని పేట్ జనం ఇచ్చిన తీర్పు ప్రకారం ఇంట్లో కూర్చోండని, మా బోయిన్ పేట్ ప్రజల దగ్గర డబ్బులు లేవు కావచ్చు కాని చాలా విజ్ఞాన వంతులని, అందుకే ఎవరికీ పదవులు ఇవ్వాలో ఎవరిని ఇంట్లో కూర్చోబెట్టాలో నిర్ణయించి వారి ఓటు అనే ఆయుధంతో తీర్పు చెప్పారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఇలాంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఒక బీసీ మహిళా ప్రజాపతినిధిని గౌరవించలేని, ఇలాంటి సంస్కార హీనులను దూరం పెట్టి నిరుపేద పేద ప్రజలకు మీరు ఇచ్చే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు మత్స్యశాఖ అధ్యక్షులు పోతర వేణి క్రాంతి కుమార్, ఇందిరమ్మా ఇల్లుల లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడవద్దు

**అకాల వర్షానికి 650ఎకరాలలో పంట నష్టం జరిగింది**

**నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తా**

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జనం సాక్షి రాయికల్ :**రైతులు అధైర్య పడవద్దు అని,అకాల వర్షాలకు 650 ఎకరాలలో పంట నష్టం జరిగిన వెంటనే జిల్లా,మండల స్థాయి వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారుల తో రైతులతో మాట్లాడడం జరిగింది అని,పంట నష్టాన్ని అంచనా వేయటం జరిగింది అని,ముఖ్యమంత్రి తో మాట్లాడడం జరిగింది అని, రైతులు నష్ట పరిహారం అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు.రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని,వ్యవసాయ యంత్రాల పంపిణీ లో పంట నష్టపోయిన రైతులకు ప్రాధాన్యం కల్పిస్తామని అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.దేశంలో ఎక్కడాలేని విధంగా ఏకకాలంలో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయడం జరిగిందని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఆకాల వర్షాలకు దెబ్బతినడం చాలా బాధాకరం అన్నారు.జిల్లా కలెక్టర్ ఇప్పటికే పంట నష్ట రిపోర్ట్ పంపడం జరిగింది అని, ప్రభుత్వం పంట నష్ట పరిహార చర్యలు చేపడుతుంది అని ధైర్యంగా ఉండాలని రైతులను కోరారు.వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో పంట నష్ట పోయిన రైతులు ప్రాధాన్యం ఇవ్వాలి అని అధికారులను ఆదేశించారు. త్వరలో రైతు భరోసా కూడా ప్రభుత్వం ఇస్తుంది అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన ఈ ప్రభుత్వం వచ్చాక 33వేల కోట్ల అసలు వడ్డీ రూపంలో చెల్లించింది అని గుర్తు చేశారు.ప్రభుత్వం ఆర్థిక లోటు ఉన్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది అన్నారు. అందరికీ అండగా ఉంటా అన్నారు.కౌలు రైతులు,రైతు కూలీల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్,మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు,మండల నాయకులు కోల శ్రీనివాస్,ఏనుగు మల్లారెడ్డి,సురేందర్ నాయక్,ఉప సర్పంచ్ సుధీర్, మండల మాజీ కోఆప్షన్ మెంబర్ ముఖిద్, వార్డుసభ్యులు నారాయణ, భరత్ రెడ్డి,విజయ్,నర్సా రెడ్డి,నాయకులు బేతి మోహన్ రెడ్డి, భీతి మల్లారెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ ముక్తేశ్వర,అధికారులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదవండి ఉన్నత శిఖరాలను అధిరోహించండి

**మీసాల మల్లారెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్**



**రుద్రంగి ఫిబ్రవరి 26 (జనం సాక్షి)**స్థానిక జడపెహచ్ఎస్ పాఠశాలలో ఎక్స్పర్ట్ అవగాహన కార్యక్రమం గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రుద్రంగి గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి డా. మీసాల మల్లారెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ మరియు డా పడాల తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.ఆర్.ఆర్ కళాశాల కరీంనగర్ లు హాజరైన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పదవ తరగతి తర్వాత విద్యార్థులు ఎంచుకోవాల్సిన కోర్సుల వివరాలను కెరీర్ గైడెన్స్ అదేవిధంగా ఉన్నత చదువులు అభ్యసించాలంటే ఇప్పటినుండే కష్టపడి చదవాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని విద్యనే మూలధనమని, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో భాగంగా రుద్రంగి గ్రామానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. మీసాల మల్లారెడ్డి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడులను మరియు పెన్ను, స్కేల్, పెన్సిల్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు అంజలి,వసంత్,బాలరాజ్,గడప వేణు కుమార్, సుమతి,పూర్ణిమ ,వర్కల, సురేష్,రమణారెడ్డి,గోపి హనుమంత్,సతీష్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల కోసం విద్యార్థులకు తక్షణ బస్సు సౌకర్యం కల్పించాలి



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 26 (జనం సాక్షి)**ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్న కీలక సమయంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సిరిసిల్ల డిపో పరిధిలోని ప్రతి గ్రామానికి సమయానికి బస్సులు నడిచేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు కంచర్ల రవి గౌడ్ డిపో మేనేజర్ను కోరారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులు బస్సులు లేని కారణంగా ఆలస్యంగా చేరుకోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని ఆయన స్పష్టం చేశారు.అవసరమైతే ప్రత్యేక, అదనపు బస్సు సర్వీసులు వెంటనే ఏర్పాటు చేయాలని, పరీక్ష రోజుల్లో విద్యార్థులు ఎక్కడ చేతి ఎత్తినా బస్సులు తప్పనిసరిగా ఆపాలని డ్రైవర్లకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిపో అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మట్టి శ్రీనివాస్,వడ్లూరి వేణు, నవీన్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కూచిరాజ్ పల్లి లో ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోసిన వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గానికి ఎక్కువ మొత్తంలో అర్హులైన ప్రజలకు అభివృద్ధి, నిధులు,సంక్షేమ ఫలాలు అందించాలని దృఢ సంకల్పంతో తెలంగాణ ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆశీస్సులు, ప్రత్యేకమైన దృష్టితో పేదోడి సొంతింటి కలను నిజం చేయాలనే సంకల్పంతో వారు పని చేస్తున్నారని ఆ కార్యాచరణ భాగంలో మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజుపల్లి లో కామనీ భాగ్య, కొమురయ్య కు నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంథని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి చేతుల మీదుగా గురువారం నూతన ఇంటి నిర్మాణానికి భూమి పూజా చేసి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర, శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి సత్తయ్య, కామణి రమేష్, మిట్టపల్లి కిషోర్, మాదేశి పద్మ, అంబటి సాయి తదితరులు పాల్గొన్నారు..

## కార్పొరేషన్ లో ఒక్క రూపాయి దహన సంస్కారాలు పునరుద్ధరించండి

### మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన మహంకాళి స్వామికి శుభాకాంక్షలు

### సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం కార్పొరేషన్ లో గతంలో ఒక్క రూపాయికే దహన సంస్కారాల ఏర్పాట్లు కార్పొరేషన్ వారే నిర్వహించేది కానీ గత రెండు సంవత్సరాలుగా అట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని నూతన పాలకవర్గం ఏర్పడినందున ఒక్క రూపాయితో దహన సంస్కారాల కార్యక్రమాలు మళ్లీ పునరుద్ధరించాలని మేయర్ మహంకాళి స్వామికి సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య విజ్ఞప్తి చేశారు. అనంతరం సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ లోని పేద దళిత బహుజన ప్రజలు వారికి సంబంధించిన వారు మరణించినప్పుడు ఒక్క రూపాయితో జరిగే దహన సంస్కారాల కార్యక్రమంతో కొంత చేయూత లభించేదని ఆర్థికంగా చితికిపోయిన పేదలకు ఈ కార్యక్రమం ద్వారా కార్పొరేషన్ సహాయం చేసేదని కానీ గత కొన్ని రోజులుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహణ లేకపోవడం వల్ల చాలామంది పేదలు మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందికి గురవుతున్నారని వారన్నారు పేద ప్రజల మన్ననలతో గురువారం మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన మహంకాళి స్వామి కార్పొరేషన్ లో కొంత బడ్జెట్ కేటాయించి దహన సంస్కారాల కార్యక్రమాలను మళ్లీ పునరుద్ధరించాలని సూర్య కోరారు. ఈ విషయంలో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక శ్రద్ధ చూపించి ఈ కార్యక్రమానికి బడ్జెట్ కేటాయించే విషయంలో చర్యలు తీసుకోవాలని కోరారు.

## కరీంనగర్ మేయర్ శ్రీనివాస్ కు.. బీజేపీ నేతల ఆత్మీయ సత్కారం



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లిలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ కు విచ్చేసిన కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ ను కలసి పెద్దపెల్లి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చ గిరి రాము ఆధ్వర్యంలో శాలువా కప్పి ఆత్మీయ సత్కారం (ఘనంగా సన్మానం) చేశారు. ఈ కసందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... కరీంనగర్ లో చాలామంది కార్యకర్తల కష్టం వల్ల బండి సంజయ్ తెగువ వల్ల నేను మేయరు కావడం జరిగిందని, నాలాంటి సామాన్య కార్యకర్తకు ఇలాంటి పదవి ఒక బీజేపీలో మాత్రమే దక్కుతుందన్నారు. అలాగే కమాన్ పూర్ లో చాలా మహిమ గల ఆది వరహాస్వామిని త్వరలోనే దర్శించుకుంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, కమాన్ పూర్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు జంగ పల్లి అజయ్, మల్లరపు అరుణ్, బర్ల రమేష్, బండ రాయలింగు, చొప్పరి రాజు, ఇరుగు రాల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన సర్పంచ్ రేసు రఘు



**ముస్తాబాద్ ఫిబ్రవరి 26 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గన్నేవారిపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరిగింది (గన్నేవారిపల్లె) నిమ్మల వారి పల్లెలో నిమ్మల లక్ష్మి ప్రభాకర్ గృహప్రవేశానికి హాజరైన గన్నేవారిపల్లె సర్పంచ్ రేసు రఘు హౌసింగ్ ఏఈ గ్రామపంచాయతీ సెక్రెటరీ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ కోదాటి రాజు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే ఆంజనేయులు వార్డు సభ్యులు రజిత శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు

## కెనాల్ కాల్వపైన రోడ్డు ప్రమాదం

**ముస్తాబాద్ ఫిబ్రవరి 26( జనం సాక్షి)**సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వాలు మారుతున్న ఎక్కడ చేసిన గొంగడి అక్కడే కాగితాలకు పరిమితం అవుతున్న మరమ్మతులకు నోచుకోవడం లేదు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి ఇటు కెనాల్ అధికారులు గానీ ఆర్ఎంబి రోడ్డు అధికారులు గాని మాదిగదంటూ చేతులు దులుపుకుంటున్నారు. మండల కేంద్రంలోని చిప్పల పెల్లి నుండి గోపాల్ పల్లెకు పోయే శివారులో చాలా ప్రమాదంగా పోచి ఉంది. రెండు విరువైపులా వాహనాలు ఎదురవుతే కెనాల్ కాల్వలో పడే ప్రమాదం పోచి ఉంది. ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు సేఫ్టీ బోర్డు రెండు వైపులా ఏర్పాటు చేయాలి ఎలాంటి సేఫ్టీ లోయకుండా రోడ్డు ప్రమాదకరంగా ఉంది . అధికారులు రోడ్డును బ్రిడ్జి పనులు చేపట్టాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## 27న హైదరాబాదులో జరిగే సదస్సును విజయవంతం చేయండి

### సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేశ



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం టౌన్ అంభేద్కర్ చౌక్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ "వంద సంవత్సరాల ఆవిర్బావ సధస్సు పోస్టర్ల"ను గురువారం విడుదల చేశారు. ఈ సంధర్భంగా సి.పి.ఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్ లు మాట్లాడుతూ.. భూమి, బుక్తి, ఈదేశ విముక్తికై ఆనాడు 1925 లో పురుడు పోసుకున్న కమ్యూనిస్టు పార్టీ నేటికి వంద సంవత్సరాలు నిండిన సందర్భంగా ఈ నెల 27 న హైదరాబాద్ (సుందరయ్య విజ్ఞాన కేంద్రం) లో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో "ఆవిర్బావ సదస్సు" నిర్వహించడం జరుగుతుందని, కమ్యూనిస్టు పార్టీ చేసిన అనేక త్యాగాలను, ఉద్యమపోరాట ఫలాన్ని వివరించుటం జరుగుతుందనీ, ఆరోజుల్లో బ్రిటిష్ వలస పాలకులు ఫ్యూడల్ ప్రభువులు, సంస్థాన దిశలు, స్థానిక రాజులు, పచ్చి నిరంకుశంగా పాలన సాగిస్తున్నప్పుడు ఈ కమ్యూనిస్టు పార్టీ దేశ ప్రజలకు "ఎర్రజెండా"గా పరిచయమైందని, దేశానికి బ్రిటిష్ పాలకుల నుండి స్వాతంత్రం, స్వేచ్ఛ, కావాలని నినాదించిందని, తదనంతర కాలంలో పార్టీ దున్నేవానికి భూమి అనే విప్లవకర నినాదాలు ఇచ్చిందనీ, కమ్యూనిస్టు పార్టీ వలసవాద కాలంలోనే బ్రిటిష్ పాలకుల నుండి తీవ్రమైన నిర్బంధాన్ని అణిచివేతను చవిచూసిందనీ, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం మీరాట్, కాన్పూర్ లాంటి కుట్ర కేసులను ఎదుర్కొన్నదని, పలువురు కమ్యూనిస్టు నేతలు దేశ బహిష్కరణకు గురయ్యారని, తెలంగాణ ప్రాంతంలో కూడా కమ్యూనిస్టు పార్టీ నిషేధానికి గురి కావాల్సి వచ్చిందని, దేశ, ప్రపంచం మెచ్చుకో తగిన భూ పోరాటాలు, కార్మిక వర్గ పోరాటాలు ఆదివాసి, రైతాంగ, మహిళా, తదితర పోరాటాలను కమ్యూనిస్టు పార్టీ నడిపించిందనీ, దేశ ప్రజల ప్రయోజనాల కోసం నెత్తుటి, త్యాగాలతో పోరాడి గొప్ప కీర్తిని, పేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్నదని, ఇందులో బాగంగానే 1946 నుండి 1951 వరకు తెలంగాణ ప్రాంతంలో క్రూర నిజాం నవాబ్, నిరంకుశ పాలనకు, వేట్టి చాకిరికి వ్యతిరేకంగా లక్షలాది ప్రజలను కదిలించిందని, నిజాం సైన్యాలు, రజాకార్ల అఘాయిత్యాలు, అత్యాచారాలు దోపిడీని ఎదిరించడం కొరకు గ్రామీణ పేదలకు, ఆయుధాలు ఇచ్చి సాయుధ పోరాటం సాగించిందని, సుమారు పది లక్షల ఎకరాలకు పైగా భూములను పంచిపెట్టి, ఆరు వేల గ్రామ స్వరాజ్యాలను నెలకొల్పిందని, ఈ మహత్తర చారిత్రాత్మకమైన "తెలంగాణ సాయుద రైతాంగ పోరాటం"లో ఐదువేల మందికి పైగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తమ ప్రాణాలను కోల్పోయారని, వేలాది మంది స్త్రీ, పురుషులు, అంతులేని, చిత్రహింసలు, దాడులు, అరాచకాలకు గురయ్యారని, ఈ పోరాటంలో నిజాం సర్కారు నిరంకుశ దోపిడి పాలనకు గోరి కట్టి, పేదరికం నిర్మూలన, సమాజ వికాసం, దేశ అభివృద్ధికోసం పాటు పడిందని, ఇలాంటి తరుణంలో "వందేళ్ళ ఆవిర్బావ సధస్సు" సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 27న జరగుతుందని, ఈ సధస్సు విజయవంతం చేయడానికీ, విప్లవ శ్రేణులు, మేధావులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులుపాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసారు.ఇంకా ఈ కార్యక్రమంలో సి.పి.ఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా, మండల నాయకులు ఐ రాజేశం, కె ధర్మేందర్, సమ్మెట తిరుపతి, గుండు రాజయ్య, ఈదునూరి బాబు, దూలం సతీష్, తూళ్ల సతీష్, భూక్య కిషన్, ఈదునూరి అంజీ తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా.. ముక్కుసూటి గా ధర్మ శాస్త్రాలను మంచి ప్రవచనాలు చెప్పే వ్యక్తి డాక్టర్ గరికిపాటి

### మంథనిలో గరికిపాటి ప్రవచనాలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



మంథని, ( జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథనిలో మంత్రపురి ధర్మ ప్రచార సమితి ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి అయ్యప్ప స్వామి దేవాలయంలో మణికంఠ కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శకుంతల ప్రవచనాలలో సహస్రవధాని పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావు పాల్గొన్నారు. మంథని ప్రాంతానికి వచ్చిన వారిని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నిర్భయంగా ముక్కుసూటి గా ధర్మ శాస్త్రాలను మంచి ప్రవచనాలు చెప్పి వ్యక్తి డాక్టర్ గరికిపాటి. మంథని లో అనేక దేవాలయాలు ఉన్నాయని వాటికి దుపదీప నైవేద్యాలను పాటు మంత్ర ఉచ్చరణకు, వేయి పడగలు సంబంధించినటువంటి పీవీ నరసింహారావు కూడా ఇదే ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఈ ప్రాంతంలో పెద్దలు అందరు చేసే మంత్ర ఉచ్చరణ చేస్తున్నారని అన్నారు. మే మాసంలో జరిగే అంత పుష్కరాల్లో పాల్గొనాలని శ్రీధర్ బాబు కోరారు. నన్ను గాని మా నాన్నగారిని గాని గుర్తు చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈరోజు ఈ ప్రాంత ప్రజలందరికీ తరపున ఈ ప్రాంతానికి విచ్చేసినటువంటి గరికిపాటి నరసింహారావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంథని ప్రాంతంలో ఉన్న ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



### ఎస్సై అనిల్ కుమార్ యాదవ్

**మల్లాపూర్ ఫిబ్రవరి26(జనం సాక్షి)**మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో గురువారం మల్లాపూర్ ఎస్సై అనిల్ కుమార్ యాదవ్ 'అరైవ్ అలైవ్' థీమ్‌తో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు కార్యక్రమం గురించి వివరించారు.అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్/సీట్‌బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ వాడకం వంటివి ప్రమాదాలకు కారణమవుతున్నాయని, ట్రాఫిక్ నియమాలు పాటించడం అత్యవసరమని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వాడాలని, వేగ పరిమితులు, ట్రాఫిక్ సంకేతాలను గౌరవించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. 'అరైవ్ అలైవ్' అనేది జీవన విధానమని, నిర్లక్ష్యం కుటుంబాలకు నష్టం కలిగిస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనం నడపాలని యువతకు సూచించారు. అలాగే విద్యార్థులు ప్రతి ఒక్కరికి ఇలాంటి నిబంధనల గురించి వివరించాలని గంజాయికి యువత బానిస కావద్దని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పసిపాప మృతికి కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, ( జనంసాక్షి) :** నాగకర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న దేవాలయంలో దర్శనానికి వెళ్లిన చాకలి కులానికి చెందిన కుటుంబంపై కులవివక్షతో దాడి చేసి రెండు నెలల పసిగుడ్డు మృతికి కారకులైన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ డిమాండ్ చేశారు. గురువారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు మౌన ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవో సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్ మౌనిక దంపతుల కూతురు బేబీ మౌనిక ప్రపంచాన్ని చూడకముందే కులవివక్ష ఆ పసిపాప ప్రాణం తీసిందన్నారు. ఈ ఘటన మనం ఏ దశాబ్దంలో ఉన్నామో అర్థం కావడం లేదని, ఇంకా అనాగరికతలోనే ఉన్నామా అనే ఆలోచన కలుగుతుందని ఆయన వాపోయారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా అప్పుడు తన నైజాన్ని చూపుతుందని, ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయన్నారు. 1991 చుండూరులో కులాలకు కులాలకు మధ్య జరిగిన తగువులాటలో దళితులు చనిపోయారని, తాజాగా నల్గొండ జిల్లాలో రాజేష్ అనే యువకుడు లాకప్ డెత్‌లో చనిపోతే అక్కడ ఎస్‌హెచ్ఓగా ఉన్న ఓసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని రక్షిస్తూ సంఘటనకు బాధ్యుడిని చేస్తూ బీసీ సామాజిక వర్గానికి చెందిన సీఐని సస్పెండ్ చేశారని ఆయన వివరించారు. ఓసీలను రక్షిస్తూ బీసీ, ఎస్సీ ఎస్టీలను ఇబ్బందులకు ఎలా గురి చేస్తున్నారో నల్గొండ జిల్లాలో జరిగిన సంఘటనే అర్థం అవుతుందన్నారు. సీఎంగా హోం మినిష్టర్‌గా ఉన్న రేవంత్‌రెడ్డి ఈ సంఘటనపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రత్యక్షంగా ఉన్న ఎనిమిది మందిని అరెస్ట్ చేయకుండా కాపాడటం, చనిపోయిన వారి కుటుంబంపై కేసులు పెట్టించడం, వాళ్లకు వాళ్లే గలాటా సృష్టించి మళ్లీ దానిని బాధితులను బాధ్యులను చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర నలుమూలలలో ఇలాంటి ఘటనలే జరుగుతాన్నాయని అన్నారు. రాష్ట్రంలో దేశంలో ఉన్న మేధావులుగా చెలామణి అవుతు కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతున్న వాళ్లు ఇలాంటి ఘటనలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రెండు నెలల పసిపాప చనిపోతే ఎందుకు మాట్లాడటంలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. పసిపాప మృతిలో బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్, కౌన్సిలర్ రాజు గౌడ్, నాయకులు తగరం శంకర్ లాల్, కొండ రవీందర్ తో పాటు అధిక సంఖ్యలో గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ ఆర్జీ.వన్ సర్వసభ్య సమావేశం



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక విద్యానగర్ లోనీ జనక్ భవన్‌లో ఐఎన్టియుసి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, పర్క్‌పై ఆదాయపన్ను మాఫీ, సొంత ఇంటి పథకం అమలు, మెడికల్ బోర్డు పునరుద్ధరణ వంటి అంశాలు ఐ ఎన్ టి యు సి ద్వారానే సాధ్యమని తెలిపారు. ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి నాయకత్వంలో ఈ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో అమలు చేయించేందుకు కృషి కొనసాగుతోందని హామీ ఇచ్చారు.గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు గడిచినా కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా ఏ ఐటియుసి రాజకీయ ప్రయోజనాలకే పని చేస్తోందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో అక్రమ పొత్తులు పెట్టుకోవడం, స్ట్రక్చర్ మీటింగ్‌ను బహిష్కరించడం సిగ్గుచేటని, అనంతరం ప్రాతినిధ్య సంఘంగా ఐ ఎన్ టి యు సి చొరవతో మళ్లీ సమావేశం ఏర్పాటు చేయించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సహకారం పొందుతూ అదే పార్టీని విమర్శించడం తగదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో చర్చించి ఉద్యోగాల వయోపరిమితి 35 నుండి 40 సంవత్సరాలకు పెంపు,కాంట్రాక్టు కార్మికులకు బోనస్ రూ. 1 కోటి ప్రమాద బీమా,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయించామని గుర్తు చేశారు.అలాగే కార్మికుల సొంత ఇంటి పథకం, పర్క్‌పై ఆదాయపన్ను మాఫీ వంటి ఎన్నికల హామీల అమలుపై మంత్రులతో విస్తృతంగా చర్చించామని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా త్వరితగతిన పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.వైస్ ప్రెసిడెంట్ కచకాయల సదానందం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, వైస్ ప్రెసిడెంట్ దాస్, కార్పొరేటర్ యుగేందర్, రీజినల్ జనరల్ సెక్రటరీ లైసన్ శ్రీనివాస్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు దేవులపల్లి రాజేందర్, గరిగె స్వామి, గడ్డం కృష్ణ, బత్తుల పోచయ్య, గంద్ర దామోదర్, సెంట్రల్ సెక్రటరీ మంద రమేష్, వైస్ ప్రెసిడెంట్లు కోట రవీందర్ రెడ్డి, కొత్త సత్యనారాయణ, కలవన శ్యామ్, బ్రాంచ్ సెక్రటరీలు ఎదులాపురం శ్రీనివాస్, గుండేటి శ్రీనివాస్, అల్లావుద్దీన్, ఆంజనేయులు, బుచ్చి రెడ్డి, గాదె సంపత్, గంగాధర్, కుమారస్వామి, గణపతి దామోదర్, సదానందం, సిరిపురం నర్సయ్య, రాజయ్య, గట్టు రాజు, కొండ శ్రీనివాస్, నయీం, తిరుపతి, కృష్ణ, మహిళా నాయకులు లలిత, శారద తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మనాలి-ఠాకూర్

### - ప్రజా పాలనలో ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా

### ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించడం జరుగుతోందనీ..ఈ పథకం కింద నిర్మించబడిన గుడిపల్లి గ్రామంలోని నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరై నూతన గృహాన్ని ప్రారంభించి లబ్ధిదారులను అభినందించారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అనే కలను నిజం చేయడం రాష్ట్ర ప్రభుత్వ మరియు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లక్ష్యం అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఎంతో మంది నిరాశ్రయులకు స్థిర నివా సం లభిస్తోందనీ పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని" తెలిపారు. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మరియు స్థానిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సింగరేణి పరిరక్షణకై ఉద్యమిద్దాం

### కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు



**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక తిలక్ నగర్ హెచ్ఎంఎస్ ఆఫీసులో గురువారం కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ కార్మిక హక్కులు పై సమావేశం జరిగినది ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ హమ్మద్ , టీఎస్ యుఎస్ సము రాజన్న రాష్ట్ర కార్యదర్శి, జి ఎల్ బి కే యు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్. ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాతంగి రాయమల్లు టీఎన్టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, నాయకులు మాట్లాడుతూసింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు సింగరేణి పరిరక్షణకై ఐక్య ఉద్యమాలయ శరణ్యమని కార్మిక వర్గానికి పిలుపునిస్తూ సింగరేణిలో జరిగే పోరాటాలలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తూ సింగరేణిలో సంవత్సరానికి నాలుగు బొగ్గు గనులను వెలికితీయాలని పరుగు పందెం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఓబీని సింగరేణి కార్మికులే డంపింగ్ చేయాలని పాత బొగ్గు గనులలో షాఫ్ట్. నిర్మించి బొగ్గు ఉత్పత్తి తీయుటకు దోహదపడే విధంగా సింగరేణి యాజమాన్యం చూడాలని. సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా సింగరేణిలో గుర్తింపుకార్మిక సంఘం. కాల పరిమితి ముగిసినందున సింగరేణి యాజమాన్యం వెంటనే గుర్తింపు సంఘం ఎలక్షన్ల నిర్వహించాలి. లేని పక్షాన అన్ని కార్మిక సంఘాలను సమాన హోదా కల్పించాలి. అన్ని కమిటీలలో అన్ని సంఘాలకు సమాన హోదా కల్పిస్తూ సింగరేణి యాజమాన్యం చూడాలని యాజమాన్యాన్నీ డిమాండ్ చేయడం జరిగింది. సింగరేణి మనుగడ భవిష్యత్తుపైసమాలోచన చేస్తూ సింగరేణిలో ఐక్యవేదిక తీసుకుని పోరాటంలో కలిసి రావాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ అధ్యక్షులు తిప్పారావు సారయ్య, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, ఏ ఎఫ్ టి యు ఎస్ జి ఎల్ బి నాయకులు కే.రాములు, మేకల పోచ మల్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తపాల శాఖ పథకాలపై అవగాహన సదస్సు



**మల్లాపూర్ ఫిబ్రవరి26 (జనంసాక్షి)** తెలంగాణ చీఫ్ పోస్ట్మాస్టర్ ఆదేశాలకు అనుగుణంగా తపాలా శాఖ పథకాలపై గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి అవగాహన సదస్సు మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో తపాల శాఖ పథకాలపై బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ దురిశెట్టి రాజేశం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా దురిశెట్టి రాజేశం మాట్లాడుతూ తపాలా శాఖ చేపట్టిన బేటి బచావో బేటి పడావో సుకన్య సమృద్ధి యోజన ప్రధానమంత్రి సురక్ష యోజన. గ్రామీణ తపాలా బీమా యోజన. రికార్డింగ్ డిపాజిట్లు సేవింగ్ అకౌంట్ లో తదితర పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా తీయాలని మీకు ఎల్లప్పుడూ తపాలా శాఖ ద్వారా సేవలు అందజేయ బడతాయని వారు సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ ఆశాలు ఉపసర్పంచ్ ప్రణయ్ కార్యదర్శి అశోక్ కారోబార్ సత్యనారాయణ వార్డు సభ్యులు రేణుక సంజీవ్ రాములు లక్ష్మీనారాయణ శృతి జ్యోతి సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు

# కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

మంథని, ( జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో కుట్టు మిషన్ 3వ బ్యాచ్ ని గ్రామ సర్పంచ్ దండేవేన సంధ్య - బానేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గుంజపడుగు గ్రామం లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి మహిళలకు ఎంతో చేయుతనిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ మౌనిక, ఎమ్మెస్ఎంఇ కౌన్సిలర్ రజిత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గునుగుపూలు పుస్తకావిష్కరణ కార్యక్రమం

## హాజరైన సర్పంచ్ ఎల్లయ్య సాహితి వేత్త వెంకటేశ్వర్లు పరశురాములు అశోక్ గంగారం

**గంభీరావుపేట ఫిబ్రవరి 26 (జనం సాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లాజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగన్నపేట పాఠశాలలో 60 మంది విద్యార్థులచే రచించబడిన కవితా సంపుటి "గునుగుపూలు" పుస్తకం లింగన్నపేట పాఠశాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంటి గంగారం బాలసాహితీవేత్త పెందోట వెంకటేశ్వర్లు, వాసరవేని పరుశరాములు, తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యులు, బాల సాహితివేత్త, గరిపల్లి అశోక్ , గ్రామ సర్పంచ్, పిట్ల ఎల్లయ్య గ్రామపంచాయతీ పాలకవర్గం, పాల్గొని విద్యార్థుల కవితలను ప్రశంసించడం జరిగింది. వారు మాట్లాడుతూ కవులు సమాజాన్ని మేల్కొల్పేవారని, సమాజంలో ఉన్న కుళ్ళును కడిగే సబ్బు వంటిది కవిత్వమని, కవులుగా మారే వారి ఆలోచన అత్యున్నతంగా



ఉంటుందని, భవిష్యత్తులో మంచి ఆలోచనతో ఉత్తమ కవులుగా మారి, సమాజాన్ని మార్చే కవితలు రాయాలని తెలిపారు అనంతరం కవిత పుస్తక సంపాదకులు పాఠశాల తెలుగు భాషో పాధ్యాయులు, ముత్యాల నరేందర్ ని మరియు కాలువ రాజయ్య ని, పుస్తక సమీక్ష చేసిన పర్స రిషిక లను అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మరియు పుస్తక ముద్రణకు 1975-76 లో ఇదే పాఠశాలలో 10వ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాల్గొని, ఆర్థిక సహకారం అందించి, పుస్తకావిష్కరణకు తోడ్పడటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు పాలకవర్గం పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.



## అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై జుక్కల్ ఎమ్మెల్యే చర్చ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**
జుక్కల్ నియోజకవర్గం నకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు పై జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావ్ గురువారం కలెక్టరేట్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి అభివృద్ధి పనుల పై చర్చించారు.వైద్యం,గృహనిర్మాణం, సాగునీరు, అటవీ , పర్యాటక శాఖలకు సంబంధించిన పనుల పురోగతి పై చర్చించి ప్రజలకు మెరుగైన సేవలు అందించి జుక్కల్ నియోజకవర్గం ను అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ

**కథలాపూర్, ఫిబ్రవరి 26(జనంసాక్షి)**
కథలాపూర్ మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో గురువారం రోజు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ ప్రోగ్రాంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా. చంద్రశేఖర్ గౌడ్ మరియు సంఘ సభ్యులు పాలుగోన్నారు.



# అరకొరగా మధ్యాహ్న భోజనం

**●నీళ్ల లాంటి కూరలు ●మారన్నం అడగని పరిస్థితి**
**●అధికారుల పర్యవేక్షణ లోపం ●అసంతృప్తిలో విద్యార్థులు**




**శంకరపట్నం ఫిబ్రవరి 26 జనంసాక్షి**
శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో అరకొరగా మధ్యాహ్నం భోజనాన్ని పెడుతున్నట్లు విద్యార్థులు వాపోయారు. భోజనం లో నాణ్యత లేదని నీళ్ల లాంటి కూరలతో సరిపెడుతున్నారని, అన్నం కూరలను సరిపడా వడ్డించడం లేదని విద్యార్థులు వాపోయారు. రెండవసారి అన్నానికి వెళ్తే బెదిరిస్తున్నారని విద్యార్థులు తెలిపారు. దీనిపై మధ్యాహ్నం భోజనం వంట చేసే నిర్వాహ కులను అడిగితే వారికి కొద్ది నెలలుగా బిల్లులో రావడంలేదని, కెసిఆర్ ప్రభుత్వ హయాములో బిల్లులు వెంటవెంటనే వచ్చేవని ఈ ప్రభుత్వ హయాంలో బిల్లులు రావడం లేదని వారు నిర్లక్ష్యపు సమాధానాన్ని ఇచ్చారు. దాదాపు 500 మంది విద్యార్థులు చదువుకునే ఈ పాఠశాలలో అరకొర భోజనంతో పిల్లల కడుపు మాడుస్తున్నాట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిసినప్పటికి ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. పై అధికారుల పర్యవేక్షణ లోపం విద్యార్థులకు శాపంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్



**బోధన్, ఫిబ్రవరి 26 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు 5 లక్షలతో గ్రామంలోని 9వ వార్డులో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను గురువారం టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు వెచ్చించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేసి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికలలో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని గంగా శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, ఉప సర్పంచ్ మహ్మద్ షబ్బీర్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, గ్రామస్తులు మంద నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి రేష్మ బేగం తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**బోధన్, ఫిబ్రవరి 26 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్ష కొనసాగగా, విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సదుపాయం, ఏ.ఎన్.ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఉన్నారు.

## పెంటాకలాన్ ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**బోధన్, ఫిబ్రవరి 26 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం పెంటాకలాన్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.భూమాయప్ప మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగగాలని అన్నారు. గ్రామ సర్పంచ్ కర్లం కళావతి నాగరాజు మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుడు నర్సడిగల్ల అబ్బయ్య సర్టిఫికెట్ ఫైళ్లను అందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, నాయకులు గంగా ప్రసాద్ గౌడ్,దమ్మయ్య ఇతర పెద్దలు పాల్గొన్నారు.



## ఎరాజ్ పల్లిలో యూరియా కొరతపై రైతుల నిరసన

**బోధన్, ఫిబ్రవరి 26 ( జనంసాక్షి ) :**
ప్రస్తుతం వరి పంటలు పొట్ట దశకు చేరుకున్నాయని ఈ మేరకు రైతులు చివరగా వేసే మందులో యూరియా లేకపోవడంతో నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని నిరసిస్తూ గురువారం బోధన్ మండలం ఏ రాజ్ పల్లి గ్రామంలో రైతులు నిరసన తెలిపారు. ఈ మేరకు రైతులకు సరిపడా యూరియాను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారా యూరియాను కొనుగోలు చేయాలంటే నిరక్షరాస్య రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందువల్ల యాప్ ద్వారా కాకుండా నేరుగా రైతులకు సహకార సంఘాల ద్వారా యూరియాను అందించాలని వారు డిమాండ్ చేశారు. యూరియా కొడతా అరికట్టడానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.





## ఎస్ ఆర్ ఫౌండేషన్ సేవలను ప్రశంసించిన జిల్లా కలెక్టర్ సీఎం కప్ విజేతలకు అభినందనలు కామారెడ్డి కలెక్టరేట్‌లో అభినందన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లాలో సేవా కార్యక్రమాలతో ముందంజలో ఉన్న ఎస్ ఆర్ ఫౌండేషన్ సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలైన కామారెడ్డి జిల్లా, బిబిపేట మండల కరాటే విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన కరాటే విద్యార్థులు డాకూరి రోహిత్, మైనస్ 63 కేజీల విభాగంలో బ్రౌన్స్ పతకం, చిట్టబోయిన వంశీ , సిల్వర్ పతకం సాధించిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లాభాపేక్ష లేకుండా విద్యార్థుల అభివృద్ధికి, క్రీడలకు, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఎస్ ఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామానికి మాత్రమే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలనీ,పేదలకు మరింతగా సేవలు అందిస్తూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఫౌండేషన్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విట్టర్, జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బిబిపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కప్పురా రవీందర్ రెడ్డి, మాందాపూర్ సర్పంచ్ హరీష్, కుమ్మరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారాలు.. నల్ల వజ్రం అవార్డులు..

**- మార్చి 28, 29 తేదీలలో జాతీయస్థాయి నృత్య పోటీలు..- తార ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు రాజేష్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**

తారా ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో మార్చి 28, 29 తేదీలలో గోదావరిఖనిలో రెండు రోజులపాటు జాతీయస్థాయి నృత్య పోటీలు, ఉగాది పురస్కారాలు, నల్ల వజ్రం అవార్డ్స్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించనున్నట్లు అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్, ఇప్టా జాతీయ సమితి నాయకులు కే.స్వామి తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తారా ఆర్ట్స్ అకాడెమి ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటుగా ఉత్తరాఖండ్, తమిళనాడు, అండమాన్ నికోబార్, అమెరికా, మలేషియా, సింగపూర్, స్విట్జర్లాండ్, తైవాన్ తదితర దేశాలలో సైతం కళోత్సవాలు నిర్వహించి, వివిధ రంగాలలో లబ్ద ప్రతిష్టులైన వారిని సముచిత రీతిన సత్కరించడం జరిగిందన్నారు. గోదావరిఖని కేంద్రంగా 2021లో భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు శతజయంతి ఉత్సవాలు, ఆజాదీకా అమృత్ మహోత్సవ్, 2024లో విభిన్న రంగాలలో రాణిస్తున్న సుమారు 125 మంది సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబాల పిల్లలను గుర్తించి, నల్ల వజ్రం జాతీయ పురస్కారాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని మార్చి 28, 29 తేదీలలో గోదావరిఖని ఆర్కే గార్డెన్స్ లో ఉగాది ఉత్సవాలు, జాతీయస్థాయి జానపద, శాస్త్రీయ బృంద నృత్యాల పోటీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు, సర్టిఫికెట్లతో సత్కరించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే విద్య, వైద్యం, పాత్రికేయ, న్యాయవాద, ఉపాధ్యాయ, ఉద్యోగులు, అధికారులు తదితర రంగాలలో రాణిస్తున్న వారిని గుర్తించి ఉగాది పురస్కారాలు, నల్ల వజ్రం అవార్డులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, సినీ, టీవీ నటీనటులను అతిథులుగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. నృత్య పోటీలలో పాల్గొనదలచిన కళాకారులు మార్చి 10లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 6281252369 నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కళోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు దామెర శంకర్, మేజిక్ రాజా, దయా నర్సింగ్, కనకం రమణయ్య, పి.చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.




## బోయినపల్లి మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం ఫిబ్రవరి 28 వరకు గడువు

### వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం

**బోయిన్ పల్లి ఫిబ్రవరి 25 (జనం సాక్షి)**

బోయినపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బోయినపల్లి లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 28వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రవేశ పరీక్షకు హాజరయ్యే ఓపెన్ కేటగిరి విద్యార్థులు రూ. 200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు (పిహెచ్‌సీ) మరియు ఈడబ్ల్యూఎస్ వర్గాల విద్యార్థులు రూ. 125 చెల్లించాల్సి ఉంటుంది. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.విద్యార్థుల సౌకర్యార్థం పలు ప్రాంతాల నుంచి మోడల్ స్కూల్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

**1 కరీంనగర్ నుండి కోదురుపాక మీదుగా మోడల్ స్కూల్ వరకు**

**2 కరీంనగర్ నుండి బావుపేట, విలాసాగర్ మీదుగా మోడల్ స్కూల్ నుండి అనంతపల్లి వరకు**

**3 వేములవాడ నుండి అయ్యోరుపల్లి, రత్నంపేట, రామన్నపేట, దేశాయిపల్లి మీదుగా మోడల్ స్కూల్ నుండి గంగాధర వరకు**

**4 వేములవాడ నుండి స్తంభంపల్లి మీదుగా మోడల్ స్కూల్ వరకు మరియు అక్కడి నుండి గంగాధర వరకు**

**5 గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ రఘునాథ్ కోరారు.**





## మేయర్ పీఠం అధిష్టించిన స్వామికి శుభాకాంక్షలు

**- 46వ డివిజన్ కాంగ్రెస్ నాయకురాలు పోరండ్ల శారద..**

**గోదావరిఖని, జనంసాక్షి :**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సహకారం..ఆశీసులతో రామగుండం కార్పొరేషన్ మేయర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన మహంకాళి స్వామికీ, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్యకు కాంగ్రెస్ నాయకురాలు పోరండ్ల శారద గురువారం శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం శారద మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ లను, మేయర్ డిప్యూటీ మేయర్ లను భారీ మెజారిటీతో గెలిపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీనీ మరింత బలోపేతం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## అనీమియా బాధితుడికి సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత

### రక్తదానానికి యువత ముందుకు రావడం అభినందనీయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎల్లారెడ్డి కి చెందిన వృద్ధుడు ప్రభులు కి అనీమియా వ్యాధితో బాధపడుతున్నందుకు ఆయనకు కావాల్సిన రక్తాన్ని ఐవిఎఫ్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్ గుప్త సహకారంతో పట్టణానికి చెందిన చీటి నిఖిల్ రావ్,మహిత్ గౌడ్ లు మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.రక్తదానంతో యువతకు ఆదర్శంగా నిలిచిన రక్తదాతలు నిఖిల్ రావ్,మహిత్ గౌడ్ లకు అభినందనలు తెలియజేశారు.




## పుట్టెడు దుఃఖంలో కౌన్సిలర్ భరోసా

### కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం ఆర్థిక సాయం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**

వేములవాడలోని 17వ వార్డుకు చెందిన తిప్పర్తి మాధవచారి అద్దె ఇంట్లో నివసిస్తున్న క్రమంలో అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న 17వ వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం మానవతా దృక్పథంతో మున్సిపల్ అధికారులతో మాట్లాడి వైకుంఠధామంలోలయన్స్ క్లబ్ నిర్వాహకులతో సంప్రదించి ఫ్రీజర్ బాక్స్‌ను ఏర్పాటు చేయించారు.గురువారం దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పిస్తూ తిప్పర్తి ఎల్లవ్వకు రూ5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి, భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం మాట్లాడుతూ నా వార్డు ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా ముందుండి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.



# కార్మికుల హక్కుల సంరక్షణకు కార్మికులు ఉద్యమించాలి

## బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 26 (జనంసాక్షి)** సింగరేణి పరిశ్రమ పరిరక్షణకు,కార్మికుల హక్కుల సంరక్షణకు కార్మికులు ఉద్యమించాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కార్మికులను కోరారు. గురువారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 సీహెచ్‌పీలో జరిగిన ద్వారా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు సంస్థను పరిరక్షణ కొరకు సిద్ధం కావాలని పిలుపునిచ్చినారు. జాతీయ సంపద కొరకు కార్మికుల చెమట చుక్కలతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న కార్మికులు సైన్యంతో సమానమని, సుదీర్ఘమైన చరిత్ర కలిగిన సంస్థలో పనిచేస్తున్న కార్మికులు తెగించి పోట్లాడే తత్వం ఉంటుందని అందుకే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం మానుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధనలో అవగాహన కలిగిన నాయకత్వం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అని బొగ్గు గనుల సాధన కోసం కృషి చేస్తామని, సింగోణి గోదావరి పరివాహక ప్రాంతం గోలేటి నుండి సత్తుపల్లి వరకు ఆరు జిల్లాలలో అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని తెలిపారు. అన్వేషణ విభాగం,సర్వే డిపార్ట్ మెంట్ నివేదికలు చెబుతున్నాయని, ఖనిజ సంపద తెలంగాణ ప్రాంత గని కార్మికుల ఆత్మగౌరవ సంపదన, సంస్థ అభివృద్ధికి,దేశ ప్రగతికి భూగర్భం నుండి వచ్చే సంపదను రాష్ట్ర ప్రభుత్వ కుట్రలతోటి ద్వంద వైఖరి విధానం వలన కొంగుబంగారమైన సింగరేణి పరిశ్రమ నిర్వీర్యం చేసే కుట్రను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దేశంలో బలమైన అత్యధిక సభ్యత్వం కలిగిన జాతీయ భావాలు కలిగిన మొదటి ప్రాధాన్యత సంఘముగా కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, విద్య వైద్యం కోసం నూతన బొగ్గు గనుల సాధన ద్వారా సింగరేణి సంస్థ పురోగతికి కార్మికులను చైతన్య పరుస్తూ పనిచేస్తుందని తెలిపారు. బీఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పొన్నమనేని వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ద్వారా సమావేశంలో నాయకులు యతిపతి సారంగపాణి, జబ్బర్ లాల్, మాదాసి రవీందర్, తడగొండ నరసయ్య మీనుగు సంతోష్, పాక కృష్ణ, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంవో అధికారినంటూ మోసం

## వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

సూర్యప్రకాష్ పై హైదరాబాద్ లోని సి సి.ఎస్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు,హైదరాబాద్ లోని సనత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు,సిద్దిపేట పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు,జగిత్యాలలో ఒక కేసులో అరెస్ట్ కాబడి, జైలు కి వెళ్లి వచ్చాడు.సూర్యప్రకాష్ ఈ నెల 23 న సాయంత్రం బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మిడ్ మానేరు ప్రాజెక్టు డీఈఈ అయిన రఘుపతి కి కాల్ చేసి తాను సిఎంఓ కార్యాలయం నుండి మాట్లాడుతున్నానని డబ్బు డిమాండ్ చేశాడు. అయితే సంబంధిత అధికారి ఎలాంటి డబ్బు చెల్లించకపోగా బోయినపల్లి పోలీస్‌లను సంప్రదించారు.ఈ సందర్భంగా సూర్యప్రకాష్ పై బోయినపల్లి ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు .రఘుపతి నుండి నేరుగా డబ్బులు తీసుకోవడానికి కొడురుపాకకు వస్తుండగా సాంకేతికత ఆధారంగా బోయినపల్లి పోలీస్ లు నిందుతున్ని గురువారం కోదురుపాక వద్ద అరెస్ట్ చేసి ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్ కి తరలించారు.నిందుతున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, కానిస్టేబుల్ కోటి, అచ్యుత్,వెంకటేష్, తేజ లను ఏఎస్పీ అభినందించారు.

# వైభవంగా సుదర్శన హోమం



**రామడుగు(జనంసాక్షి):**
రామడుగు మండలంలోని వెదిర గ్రామంలోని వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం దేవాలయంలో వేద పండితులు శ్రీధర్ ఆచార్యులు, మధుసూనాచారి, విజయసారథి ఆచార్య ,వెంకటరమణ ఆధ్వర్యంలో స్వామివారి సుదర్శన హోమ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో ఆరాధన, సహస్ర నామార్చన, ద్రావిడ వేద పారాయణం, పూర్ణాహుతి, ద్రావిడ వేద శాత్తుమర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవ నిర్వహకులు బి రెడ్డి సుమన ప్రేమ్ సాగర్ రెడ్డి, డాక్టర్ సుప్రజా, డాక్టర్ అజయ్ కుమార్ రెడ్డి ,గుర్రాల సుష్మిత త్రినాథ్ రెడ్డి ,ఉమ్మెత్తల సుధా వెంకటరమణారెడ్డి లతోపాటుగా దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజేందర్ రావు ,మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు లచ్చిరెడ్డి లతోపాటుగా గ్రామ పెద్దలు ,మహిళలు, భక్తులు ,గ్రామస్తులు పాల్గొన్నారు . కాగా శుక్రవారం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాలు పంచుకోవలసినదిగా నిర్వాహకులు కోరారు.

# రేణుక ఎల్లమ్మ దేవాలయానికి విరాళం

## - మెండే నాగరాజు యాదవ్.(అడ్వకేట్)

## - సమ్మక్క సారలమ్మ వైన్స్ నిర్వాహకులు కిరణ్ కుమార్



**పెద్దపల్లి,ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** కమాన్ పూర్ మండలం పెంచికల్పేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రతిష్ట లో భాగంగా పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన మెండే నాగరాజు యాదవ్ (అడ్వకేట్) ,5116/-8 ఇంక్లైన్ కాలనీ లోని సమ్మక్క సారలమ్మ వైన్స్ నిర్వాహకులు, కిరణ్ కుమార్ 10,116./-విరాళాలు అందజేశారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు బైరి అంజయ్య గౌడ్, మరియు సంఘ సభ్యులు రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి , అలాగే ప్రతిష్టకు సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు.వారితో మెడగొని సదానందం గౌడ్,తాళ్లపల్లి నరసయ్య గౌడ్,తదితరులు ఉన్నారు.



# రంజాన్ ఇఫ్తార్‌ను ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలని వినతి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 26, (జనంసాక్షి) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంజాన్ ఇఫ్తార్‌ను ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు షేక్ సాహెబ్ ఆధ్వర్యంలో గురువారం డిఎమ్‌డబ్ల్యూఓను కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ భారతీకి రంజాన్ మాసంలో ప్రభుత్వంచే నిర్వహించబడు ఇఫ్తార్‌ను జిల్లా కేంద్రంలోని జమ మజీద్‌లో, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు రాచర్ల బొప్పాపూర్ జమ మాజీద్, గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు లింగన్నపేట గ్రామం, ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వం నుండి నిధులు మంజూరు ఇప్పించాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జహంగీర్, హైమద్, గౌస్, సర్దార్ హమీద్‌లు పాల్గొన్నారు.

# చిన్నారిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 26, (జనంసాక్షి) :** భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న కులోన్మాదం, మతోన్మాదం ఇంకా పెట్రేగిపోతునే ఉందని నాగర్ కర్నూలో జరిగిన ఘటనలో చిన్నారిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల ఎల్లారెడ్డిపేట మండల ఐక్య పోరాట సమితి సలహాదారు, న్యాయవాది పసుల కృష్ణ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట కామారెడ్డి - సిరిసిల్ల ప్రధాన రహదారిపై ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల ఐక్య పోరాట సమితి, రజక సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని గురువారం పెద్ద ఎత్తున నిర్వహించారు. న్యాయవాది పసుల కృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్‌లో జరిగిన పాప హత్య కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపి పాప కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 18వ తేదిన నాగర్ కర్నూల్‌లోని దేవాలయంలోకి రజక కులానికి చెందిన ఆమె, ఆమె భర్త కుటుంబ సభ్యులు కలిసి దర్శనానికి వెళ్లగా పెత్తందారులు గుడిలోనికి వెళ్ళకుండా అడ్డుకోవడంతో పాటు ఆమె ప్రశ్నించినందుకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఆమెను, ఆమె భర్తను కొట్టి పాపను తన్నడంతో పాప మరణించిందని ఆ పాప మరణానికి కారకులైన వారిని అక్కడి డిఎస్పి, సిఐ, ఎస్ఐ, ఎస్పైలు హత్య నేరం కేసు నమోదు చేయకుండా వదిలిపెట్టి బాధితులపైనే కేసులు నమోదు చేయడం ఇదేక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి అధ్యక్షులు నాకాపురం లక్ష్మణ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, కంచర్ల రాజు, రజక సంఘం మండల అధ్యక్షులు కంచర్ల నర్సింలు, బండారి బాల్ రెడ్డి, కదిరే భాస్కర్ గౌడ్, సాయి ప్రేమ్, ఎడ్ల రాజ్‌కుమార్, ఎడ్ల సందీప్, లింగాల సందీప్, జి మల్లేశం, జి. సురేష్, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, అంగూరి ప్రవీణ్, బీపేట మల్లేష్, మందాటి రాజు యాదవ్, మానుక నాగరాజు యాదవ్, దండు శ్రీనివాస్ ముదిరాజ్, రవి, జుబేర్, జీడి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# నేడు పోలీసుల ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 26, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పి మహేష్ బి. గితే ఆదేశానుసారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పోలీస్ ఆధ్వర్యంలో అశ్విని నర్సింగ్ హోమ్ వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ రాహుల్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో అశ్విని హాస్పిటల్ ఎల్లారెడ్డిపేట సహకారంతో వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడును. ట్రాక్టర్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, ట్రావెల్స్ డ్రైవర్లు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ కే. రాహుల్‌రెడ్డి తెలిపారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 103 కిలోల బరువున్నా మహిళకు విజయవంతమైన శస్త్ర చికిత్స

**- డాక్టర్ కే శ్రీధర్.. సూపరిండెంట్ - ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలానికి చెందిన 45 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పి మరియు తీవ్ర రక్తస్రావం తో బాధ పడుతూ ముత్తారం మాజీ( జెడ్పిటిసి) ని సంప్రదించగా, వారు ఐటీ మినిస్టర్ దుదిల్ల శ్రీధర్ బాబు కి విషయం తెలియ పరచగా మంత్రి సూచనల మేరకు సదరు పేషెంట్ ను డా శ్రీధర్ (డి సి హెచ్) పెద్దపల్లి పెద్దపల్లి మాతాశిశు ఆసుపత్రి లో అడ్మిట్ చేశారు.ఈ పేషెంట్ కి గర్భ కోశం లో ప్రాబ్లం ఉందని గుర్తించి ,అవసరం ఉన్న పరీక్షలు అన్ని నిర్వహించారు.ఈ పేషెంట్ 103 కిలోల బరువు కలిగి ఉంది ,ఇది చాలా కష్టతరమైన ఆపరేషన్ అయిన కూడా అత్యంత నైపుణ్యం ,అనుభవం ఉన్న డా. బి. శ్రీనివాస్ ని హైదరాబాద్ నుంచి పిలిపించి గురువారం ఆ మహిళకు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ మాట్లాడుతూ తరచూ గా హై రిస్క్ ఆపరేషన్స్ నిర్వహించడం లో ముందున్న వైద్యులను మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ ని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అభినందించారు. అలాగే పెద్దపల్లి ఆసుపత్రి లో అందుతున్న సేవలను ప్రజలు







## సీట్ బెల్ట్ పోలీసుల కోసం కాదు! - మీ ప్రాణ రక్షణ కోసం!

**పెద్దపల్లి :ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :**
రోడ్డు ప్రమాదాలను నిర్మూలించాలనే లక్ష్యంతో అరైవ్ అలైవ్ రెండో విడుత కార్యక్రమం లో భాగంగా వాహనదారులందరు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, తప్పని సరిగా సీటు బెల్ట్ ధరించాలని హెచ్చరించిన పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు, బుధవారం పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో పోలీస్ అధికారులు సిబ్బందితో విస్తృతంగా సీట్ బెల్ట్ వినియోగం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి, ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా సీట్ బెల్ట్ ధరించకపోవడం వలన ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, తమ విలువైన ప్రాణాలను కోల్పోవడం జరిగిందని, కావున తమ విలువైన ప్రాణాలు కాపాడు కోవడానికిడ్రైవింగ్ సమయంలో సీట్ బెల్ట్ చాలా అవసరమని, ఫోర్ వీలర్స్ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియజేస్తు అవగాహన కల్పించారు.

## నూతనంగా ఎన్నికైన,కౌన్సిలర్లకు ఘన సన్మానం!!

సుల్తానాబాద్,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :
మున్సిపల్ పరిధిలోని 6, 7 ,9 వార్డు కౌన్సిలర్లు బాకం సాయి కిరణ్, ఉట్ల వరప్రదీప్, తొర్రికొండ ప్రభాకర్ లను బస్తి దావకాన డాక్టర్ సింధుజ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సమత, అంగన్వాడి టీచర్ అరుణ ల ఆధ్వర్యంలో యాదవ నగర్ లో బుధవారం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డు పరిధిలలో ఉన్న సమస్యలను వార్డు కౌన్సిలర్ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా, వార్డు కౌన్సిలర్లు వర ప్రదీప్, బాకం సాయికిరణ్, తొ ర్రి కొండ ప్రభాకర్, మాట్లాడుతూ దశలవారీగా సమస్యలను పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరస్వతి,ఆశా కార్యకర్తలు,రమా, స్వప్న, మరియమ్మ తోపాటు యాదవ నగర్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ!!!!

సుల్తానాబాద్,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :
నూతన వధూవరులు సాయినాథ్ ఝాన్సీ లక్ష్మి వివాహం కరీంనగర్ లోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరగగా, వివాహ వేడుకలకు నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## అభివృద్ధి, సంక్షేమం అంటేనే కాంగ్రెస్ పార్టీ!!!

**- కాంగ్రెస్ పేద ప్రజల పార్టీ!!! ప్రతి నిరుపేద కోసం ప్రభుత్వం పని చేస్తుంది**
**- నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన**
**- గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి**
**- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు**

**ఎలిగేడు,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :**
మండలం లోని,ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం 20 లక్షల రూపాయల నిధులతో గురువారం, శంకుస్థాపన చేసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన అనంతరం, 5 లక్షల రూపాయల నిధులతో అంగన్వాడీ భవనం రినివేషన్ చేసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు,మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్నామని, తెలిపారు.గ్రామంలో జరిగే ప్రతి అభివృద్ధి పనులో,గ్రామస్తులు భాగస్వాములై నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులను నిలదీయాలని అన్నారు. గ్రామంలో అనేక అభివృద్ధి పనులతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్ తో పాటు, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అండగా ఉంటాం!!

**- యువ సంకల్పం ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్**

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :**
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యువ సంకల్ప ఫౌండేషన్ అండగా ఉంటుందని వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ స్పష్టం చేశారు.గురువారం,సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ లోని శాస్త్రి నగర్ గల సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో పూసాలలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థు లకు అన్ని విధాల అండదండగా మా ఫౌండేషన్ ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి చదివే విద్యార్థులకు సుల్తానాబాద్ మండలంలో ప్రతి ఒక్కరికి పరీక్ష ప్యాడులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, దానిలో భాగంగా ఈ సంవత్సరం,కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మంచి ఉన్నతమైన లక్ష్యం తోటి ముందు కొనసాగాలని మీరు ఈ పోటీ ప్రపంచంలో ఎంత చదువుతే అంత మీ తల్లిదండ్రులకు మీకు చదువు చెప్పిన గురువులకు గౌరవించిన వారవుతారుఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమాచార్యులు. ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ సభ్యులు గంగిశెట్టి ఆంజనేయులు. దేవసాని సన్నీ. నరేష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణి చేసిన

**- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు**

సుల్తానాబాద్,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :
ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు 60,06,960 /- లక్షల రూపాయలు కల్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ చీకట్ల మొండయ్య,తహసిల్దార్, పలు గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఆరవ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా!!!

**- మున్సిపల్ కమిషనర్ కు సమస్యలు వివరిస్తున్న కౌన్సిలర్ సాయికిరణ్!!**

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :**
ఆరువ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నూతనంగా ఎన్నికైన ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ స్పష్టం చేశారు.నూతనంగా ఆరవ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన భాకం సాయికిరణ్, ఆరవ వార్డులోని ఉన్నటువంటి సమస్యలను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కు వివరించారు. విడతలవారీగా ఆరవ వార్డులో ఉన్నటువంటి ప్రతి సమస్యను పరిష్కారం చేసి అభివృద్ధి చేసి చూపిస్తానని భాకం సాయికిరణ్ తెలిపారు. సిసి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు కరెంటు పోల్స్ త్రాగునీరు ఎస్సీ స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్ తదితర అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్,తో చర్చించి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు న్యాతరి దేవేందర్, ఆరెపల్లి కిరణ్ ,ఆరెపల్లి సోహన్ రాజ్ ,ఆరెపల్లి హేమన్ రాజు ,మామిడిపల్లి శ్రీకాంత్ ,కొండ్ర ప్రణయ్ ,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం నేడు

**- బత్తుల రమేష్ అధ్యక్షులు**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 26(జనంసాక్షి) :**
తెలంగాణలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లాల కార్యవర్గ ప్రతినిధులకు నేడు సమావేశం ఉదయం 11 గం.లకు పెద్దపెల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడును ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అందరూ హాజరు కావాలి– బత్తుల రమేష్ బాబు రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు..పెద్దపల్లి జిల్లా. సెల్: 94419 69963,98489 21252.

### జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్!!

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 26(జనంసాక్షి) :**
ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో పదోవ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో విజయం సాధించి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ వేణును తమ కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, గత కొంతకాలంగా మున్సిపల్ లోని పదిహేను వార్డులలో గత కొంతకాలంగా, అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి చొరవ,చూపాలని కోరగా, వారు సానుకూలంగా స్పందించారు. జిల్లా కలెక్టర్కు బొకే అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. నూతనంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన అంతటి పుష్పలతను, జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ పాల్గొన్నారు.



